పెన్ పవర్
ప్రకాశం



# మిర్చికి ఘాటు తక్కువైంది..!

**పెరిగిన పెట్టుబడి ఖర్చులు**
**గతేడాదితో పోలిస్తే**
**40-50 శాతం తగ్గిన ధరలు**
**భారీగా పేరుకుపోతున్న నిల్వలు**
**కోల్డ్ స్టోరేజీలో నిల్వచేసి**
**నష్టపోయిన రైతులు**
**ధరల తగ్గుముఖంతో**
**సాగు చేసిన రైతుల్లో ఆందోళన**

**పుల్లల చెరువు పెన్ పవర్ ఫిబ్రవరి 16**

మండలంలో ఈ ఏడాది మిర్చి సాగు చేసిన రైతులకు ఘాటు తగ్గింది. వరుస తెగుళ్లు కోలుకోక ముందే ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. దీంతో మిర్చి సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. పెరిగిన పెట్టుబడులు ఒక వైపు, దిగుబడులు చూస్తే మరొక వైపు, మిర్చి రైతును కన్నీరు పెట్టిస్తున్నాయి. ఎకరానికి రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు పెట్టుబడులు పెట్టారు.ఈ ఏడాది దిగుబడులు ఆశ జనకంగా ఉన్న ధరలు పడిపోవడం వల్ల రైతులు నష్టాలు పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో రైతులు పెట్టుబడి పోను కూలి, కోత, ఖర్చులకే సరిపోయే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం నెల రోజుల నుంచి ముమ్మరంగా మిర్చి కోతలు కోసి కల్లాల్లో ఆర బెట్టారు. అమ్మకాలు కూడా చేస్తున్నారు. కొంత మంది రైతులు గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లి అమ్ముకుంటుండగా మరి కొంత మంది రైతులు కల్లాల్లోనే దళారులకు అమ్ముకుంటున్నారు. తేజ రకం 10వేలకు కొనుగోలు చేస్తున్నారు. దళారులైతే ఇంకా రేట్లు తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. దీంతో అసలే పెట్టుబళ్ళతో ఎక్కువై అనుకున్న గిట్టు బాటు ధర రాక మిర్చి సాగు చేసిన రైతులు అల్లాడుతుంటే మరో వైపు దళారులు నిలువునా మిర్చి రైతులను మోసం చేస్తున్నారు.

**మిర్చి ధరలు పతనమవుతున్నాయి**

గతేడాదితో పోల్చితే అన్ని రకాల మిర్చి ధరలు 40-50% మేర తగ్గాయి. విదేశాలకు ఎగుమతులు తగ్గడం, నిల్వలు పెరగడం, కొత్త మిర్చి మార్కెట్లోకి వస్తుండటంతో ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. గతేడాది తెగుళ్ల తదితర ప్రభావంతో కొంత మేర దిగుబడులు తగ్గాయి.వాతావరణ పరిస్థితులు, కొంత మేర వైరస్, నల్లదోమ ప్రభావం ఉన్నప్పటికీ ఈ ఏడాది పంట దిగుబడులు కొంత ఆశాజనకంగా ఉంటాయనే భావన మార్కెట్ వర్గాల్లో వ్యక్తం అవుతోంది. తగ్గుతున్న ధరల దృష్ట్యా తాజాగా మిర్చి పంట సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. మిర్చికి ఎకరాకు పెట్టుబడి రూ1.5 లక్షల వరకు అవుతుంది. క్వింటా మిర్చి కోసేందుకే తేజ వంటి రకాలకైతే రూ.6000కు పైగా ఖర్చు అవుతుంది. మూడేళ్లుగా మిర్చి ధరలు స్థిరంగా ఉండటంతో మిర్చి పంటకు మంచి ధర వస్తుందని ఆశతో గతేదాది రైతులు కోల్డ్ స్టోరేజిల్లో నిల్వ చేశారు. ధరలు పతనం కావడంతో వీరంతా భారీగా నష్టపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోల్డ్ స్టోరేజీల్లో 50-60 లక్షల మిర్చి బస్తాలు నిల్వలున్నట్లు సమాచారం. గుంటు పరిసర ప్రాంతాలో 30 లక్షల బసాల మిర్చి విల్యలు ఉన్నాయి.

**మిర్చి ధర గణనీయంగా పతనమవుతోంది.**

రెండు నెలలుగా ధర బాగా పడిపోయింది. గత ఏడాది పంట సీజన్లో గరిష్టంగా క్వింటాలుకు రూ.22,300 పలికిన మి ర్చి.. ప్రస్తుతం రూ.16 వేలకు దిగజారింది. మోడల్ ధర రూ.19 వేల నుంచి ఉండగా.. ప్రస్తుతం రూ.12 వేల నుంచి రూ.13 వేలకు మించి పలకడం లేదు. పంట సీజన్తో ధరతో పోలిస్తే ప్రస్తుతం దాదాపు రూ.10 వేల మేర ధర పడిపోయింది. ప్రస్తుతం గరిష్ట ధరలు రూ.16,700 నుంచి రూ.16 వేలు గా, మోడల్ ధర రూ.15 వేలు మొదలు రూ.13 వేల వరకు పలుకుతున్నాయి. దీంతో అధిక ధరలు ఆశించి మిర్చిని కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకొన్న వ్యాపారులు, రైతులు లబోదిబోమంటున్నారు.

**నిల్వ చేసి నష్టాల పాలు**

గడిచిన పంట సీజన్లో సగటున క్వింటా మిర్చి ధర రూ.20 వేల వరకు పలకగా.. అన్ సీజన్లో రూ.25 వేలకు చేరుతుందని అంతా ఆశించారు. దీంతో ధర మరింత పెరిగిన తర్వాత అమ్ముకోవచ్చన్న ఆశతో వ్యాపారులు, రైతులు పంటను కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేశారు. కానీ వారి అంచనాలు తలకిందులయ్యాయి. రూ.22 వేలు మొదలు రూ.19 వేల వరకు ధర పలికిన సమయాన కోల్డ్ స్టోరేజీల్లో నిల్వచేయగా.. ఇప్పుడు ధర క్రమంగా పతనమవుతుండడంతో దిక్కుతో చని స్థితిలో పడ్డారు. ఖమ్మం జిల్లాలోని కోల్డ్ స్టోరేజీల్లో ఇంకా 30 శాతం వరకు మిర్చి నిల్వలు ఉండిపోయాయి. తక్కువ ధరకు అమ్ముదామనుకున్నా కొనేవారు లేరని రైతన్నలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.



# సీఎం పర్యటన విజయవంతం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

**కందుకూరు మున్సిపాలిటీ 50 కోట్ల రూపాయలు నిధులు**
**గర్భ కంద్రిక భూముల పరిష్కారానికి కృషి చేసిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు**
**జీవో విడుదలపై హర్షం -ఎమ్మెల్యే ఇంటూరి**




**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 16:** స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరు పర్యటన విజయవంతం చేసిన కందుకూరు నియోజకవర్గం ప్రజలకు, అధికారులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ధన్యవాదములు తెలియజేశారు.

రాష్ట్ర ప్రజలపై గత ప్రభుత్వం చెత్త పన్ను వేయగా కూటమి ప్రభుత్వం వచ్చాక పన్ను రద్దుచేసి చెత్త నుండి సంపద సృష్టించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు.కందుకూరు పట్టణంలో గత ప్రభుత్వంలో డంపింగ్ యార్డ్ నందు 26,000 టన్నుల చెత్తను వదిలి వెళ్లారని, అది తక్కువ కాలంలో చెత్తను ఆ ప్రాంతంలో తీసివేసి ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలియజేశారు.

పట్టణ ప్రజలు చెత్తను తడి మరియు పొడి చెత్తగా వేరుచేసి పురపాలక సంఘ సానిటరీ వర్కర్లకు అందజేయాలని ప్రజలను కోరారు.కందుకూరు పురపాలక సంఘంలో మౌలిక వసతులు కల్పన కొరకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కందుకూరు విచ్చేసిన ముఖ్యమంత్రి 50 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేశారని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఎన్నో దశాబ్దాల నుంచి సమస్యగా ఉన్న గర్భకంద్రిక భూముల పరిష్కారానికి జీవో విడుదల చేసి నియోజకవర్గంలో సుమారు 1830 ఎకరాలకు శాశ్వత పరిష్కారం చూపిన చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కందుకూరు నియోజకవర్గం ప్రజల తరఫున తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, వలెటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర పార్టీ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీనివాసరావు, అల్లం వెంకటేశ్వర్లు, గొర్రెపాటి సాంబయ్య, తలతోటి మస్తాన్, పాల్గొన్నారు.

# అలసందలపల్లిలో జిబిఎస్ వైరస్ సోకి బైళ్ళ కమలమ్మ మృతి

**ఆంధ్రప్రదేశ్లో 66 జీబిఎస్**
**కేసులు నమోదైనట్లుగా చెబుతున్న అధికారులు.**
**కమలమ్మ మృతితో రాష్ట్రంలో**
**మృతుల సంఖ్య రెండుకు చేరినట్లుగా సమాచారం.**
**గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స**
**పొందుతూ మృతి చెందిన బైళ్ళ కమలమ్మ.**
**కమలమ్మ మృతితో రాష్ట్రంలో మృతుల సంఖ్య**
**రెండు కు చేరినట్లుగా అధికారులు వెల్లడి.**
**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు**
**అలసందలపల్లి పరుగులు తీసిన**
**జిల్లా డివిజన్ మండల స్థాయి అధికారులు.**
**జిబిఎస్ అంటు వ్యాధి కాదని**
**ప్రజలకు ధైర్యం చెబుతున్న అధికారులు.**
**గత మూడు రోజులుగా అలసందల**
**పల్లెలో ముమ్మరంగా సాగుతున్న వైద్య పరీక్షలు,**
**క్లోరినేషన్, శానిటేషన్ కార్యక్రమాలు.**
**కమలమ్మ మృతితో అలసందల**
**పల్లెలో విషాదం ,భయాందోళన.**












**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 16**

ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అలసందలపల్లి లో జిబిఎస్ వైరస్ తీవ్ర కలకలం రేపింది. ఆ వ్యాధి సోకిన అలసందలపల్లి గ్రామానికి చెందిన బైళ్ళ కమలమ్మ 50 అనే మహిళ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందినట్లుగా ఆమె బంధువుల ద్వారా అధికారులకు సమాచారం అందింది .దీనితో అలసందలపల్లె గ్రామంలో విషాదఛాయలు అలుముకోగా ,ఆ గ్రామ ప్రజలు జిబిఎస్ వ్యాధిని తలుచుకుంటూ తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు . మన రాష్ట్రంలో ఇప్పటివరకు జిబిఎస్ కేసులు 66 నమోదు అయ్యాయని ,నిన్నటి వరకు ఒకరు మృతి చెందారని, అయితే ప్రకాశం జిల్లాలో బైళ్ళ కమలమ్మది తొలి కేసని అధికారులు చెబుతున్నారు. అలసందలపల్లి గ్రామానికి చెందిన బైళ్ళ కమలమ్మ ఈ నెల 2వ తేదీన తీవ్ర అస్వస్థతకు గురైంది. పక్షవాతానికి గురైనట్లుగా లక్షణాలు కనిపించడంతో ఆమెను మొదట గిద్దలూరు ఆసుపత్రులలో చికిత్స చేయించారు, గిద్దలూరు ప్రభుత్వ వైద్యాధికారుల సలహా మేరకు ఈ నెల మూడో తేదీన కమలమను గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు అక్కడి వైద్యులు ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలను హైదరాబాదు ల్యాబ్ కు పంపించారు. హైదరాబాదు ల్యాబ్ నుంచి పరీక్షల ఫలితాలు రావడంతో కమలమ్మకు సోకింది జి బి ఎస్ వ్యాధి అని నిర్ధారించారు .ఆ మేరకు ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా కు శనివారం రాత్రి సమాచారం అందడంతో, ఆమె ఆర్డబ్ల్యూఎస్ ఒంగోలు ఎస్ ఈ డి బాల శంకర్రావుకు ,కు జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకటనాయుడుకు ,మార్కాపురం డి ఎల్ పి ఓ వై భాగ్యవతి కి సమాచారం అందించి వెంటనే అలసంద పల్లి గ్రామానికి వెళ్లి పరిస్థితులను సమీక్షించాలని ఆదేశించారు. సదరు అధికారుల సమాచారం మేరకు కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, ఈ ఓ ఆర్ డి బ్రహ్మయ్య, గిద్దలూరు ఆర్డబ్ల్యూఎస్ డి ఈ నవ కిషోర్, కొమరోలు ఏఈ కే శ్రీనివాసులు తదితరులు ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకే అలసందల పల్లె గ్రామానికి చేరి పరిస్థితులను సమీక్షించారు. దద్దవాడ పంచాయతీ కార్యదర్శి కటారు రమణ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న క్లోరినేషన్ శానిటేషన్ పనులను పరిశీలించిన అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు ఆదివారం నుంచి ఆ గ్రామంలో శానిటేషన్ క్లోరినేషన్ కార్యక్రమాలను మరింత ముమ్మరం చేశారు .కాగా అలసంద పల్లి గ్రామంలో సేకరించిన నీటి నమూనాలను పరీక్షల నిమిత్తం గుంటూరు ల్యాబ్ కు పంపించామని అయితే గ్రామం పరిశుభ్రంగా ఉన్నదని ఎక్కడ కూడా నీరు కలుషితం అయినట్లుగా నిర్ధారణ కాలేదని ఒంగోలు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ బాల శంకర్రావు తెలిపారు .గత రెండు రోజులుగా రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని షేక్ రజాత్ భాను ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆ గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, ప్రజలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. అలసందలపల్లె గ్రామానికి చేరుకున్న ఒంగోలు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ డి బాల శంకర్రావు, పొదిలి ఈ ఈ సురేష్ బాబు, గిద్దలూరు డి ఈ నవ కిషోర్, జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకట నాయుడు, మార్కాపురం డిఎల్పిఓ వై భాగ్యవతి, గిద్దలూరు ఆర్డబ్ల్యూఎస్ డీఈ నవ కిషోర్ ,కొమరోలు ఏఈ కే శ్రీనివాసరావు, ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి ఈ ఓ ఆర్ డి డి బ్రహ్మయ్య ,రాజుపాలెం పిహెచ్సి వైద్యాధికారిని రజాత్ భాను, సిహెచ్ఓ రవి కిరణ్ ,పీహెచ్ఎన్ రజని ,దద్దవాడ పంచాయతీ కార్యదర్శి కటారు రమణ ,సర్పంచ్ భూమా రమణమ్మ ,ఆమె భర్త రమణయ్య వైద్య ఆరోగ్యశాఖ ,పంచాయతీ రాజ్ ,ఆర్డబ్ల్యూఎస్ శాఖల సిబ్బంది తదితరులు అలసందలపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యటించి అమలు జరుగుతున్న క్లోరినేషన్ శానిటేషన్ పనులను పర్యవేక్షించారు, కమలమ్మ నివాసం ఉంటున్న ఇంటి వద్దకు వెళ్లి ఆమె ఇంటి పరిసర ప్రాంతాలను, వాటర్ ట్యాంకులను , విద్యుత్ మోటార్లను పరిశీలించారు. అలసందలపల్లె గ్రామంలో పారిశుధ్య పనులు సక్రమంగా సాగుతున్నాయని, పరిశుద్ధమైన తాగునీరు కూడా ప్రజలకు అందుతున్నట్లుగా ప్రజల ద్వారా తెలుసుకొని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ సందర్భంగా అధికారులు ప్రజలకు ధైర్యం చెబుతూ జిపిఎస్ కలుషిత నీరు తాగటం వలన , నిలువ ఉన్న మాంసాహార పదార్థాల వలన, ముఖ్యంగా చనిపోయిన జంతువుల మాంసం తినటం వలన సంభవించవచ్చని అభిప్రాయపడ్డారు .జిబిఎస్ అంటువ్యాధి కాదని ,అందువలన ప్రజలు భయాందోళన చెందవద్దని వారు ధైర్యం చెప్పారు. అయితే జిబిఎస్ వ్యాధి సోగిన బైళ్ళ కమలమ్మ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందిందనే సమాచారం ఆదివారం సాయంత్రం అందడంతో ఆ గ్రామంలో భయాందోళనలు, విషాదఛాయలు అలుముకున్నాయి .అధికారులు కూడా తీవ్ర నిరాశకు గురయ్యారు.

## గిద్దలూరు పోలీస్ శాఖకు "డ్రోన్ కెమెరా" బహుకరించిన టీడీపీ నాయకులు చంటి - దిలీప్




**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 16**

గిద్దలూరు పట్టణంలో నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ చేపడుతున్న కట్టుదిట్టమైన ఏర్పాట్లకు, పట్టణ తెలుగుదేశం నాయకులు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఇటీవల జిల్లా ఎస్పీ గిద్దలూరు పోలీస్ స్టేషన్ పరిశీలన సమయంలో గిద్దలూరు పట్టణంలో నేరాలు నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలివ్వటంతో పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీస్ శాఖ సన్నద్ధం అయ్యారు. అదే విధంగా గిద్దలూరు పట్టణంలో నేరాలను అరికట్టేందుకు "డ్రోన్ కెమెరా" ఎంతో ఉపయోగకరమని భావించిన గిద్దలూరు పట్టణ తెలుగుదేశం నాయకులు వేములపాటి చంటి , మరడ దిలీప్ లు, నూతన "డ్రోన్ కెమెరా"ను ఆదివారం ఉదయం గిద్దలూరు పోలీస్ స్టేషన్ లో పట్టణ సీఐ సురేష్ కి బహుకరించారు.. ఈ సందర్బంగా సీఐ సురేష్ డ్రోన్ కెమెరా అందచేసిన ఇరువురిని అభినందించి, ధన్యవాదములు తెలిపారు.

## విదేశాలలోనూ ఎమ్మెల్యే సాంబన్న పై అభిమానం





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 16**

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పై అభిమానం ఎల్లలు దాటింది. మార్టూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాకోలు వెంకటేశ్వర్లు కుమారుడు హరీష్ ఆస్ట్రేలియాలో ఉద్యోగం చేస్తున్నారు. సాంబన్న పై అభిమానంతో తాను నూతనంగా కొనుగోలు చేసిన ఎక్స్ యు వి 700 కారుపై ఎమ్మెల్యే 789 అని స్టిక్కరింగ్ చేయించాడు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్చూరు నియోజకవర్గంలో 789 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. నాటి నుంచి ఎమ్మెల్యే ఏలూరి వాహన శ్రేణికి 789 నెంబర్ ఆనవాయితీ. అయితే హరీష్ సాంబన్న పై ఇష్టంతో తన కారుకు 789 నెంబర్ తీసుకొని అభిమానాన్ని చాటుకున్నాడు.

## 18న విద్యుత్ అదాలత్

**విద్యుత్ శాఖ ఈ.ఈ మాకినేని హరిబాబు**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 16**

డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి 18 మంగళవారం నాడు ఒంగోలు డివిజన్ ఆఫీస్ నందు విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు విద్యుత్ శాఖ ఈ ఈ మాకినేని హరిబాబు తెలిపారు. విద్యుత్ సమస్యలు ఉన్న వినియోగదారులకు విజయవాడ ఆధ్వర్యంలో ఎపిసిపిడిసిఎల్ విద్యుత్ అవగాహన సదస్సు ఉదయం 10 గంటల నుండి 01.30 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ అధికారులు ఈ అదాలత్ లో పాల్గొంటారని చెప్పారు. ఒంగోలు,నాగులుప్పలపాడు, కొత్తపట్నం,మద్దిపాడు, టంగుటూరు, సంతనూతలపాడు మండలాల పరిధిలోని వినియోగదారుల ఫిర్యాదులను రాతపూర్వకంగా సర్వీస్ కనెక్షన్ నెంబర్ పూర్తి అడ్రస్ తో తమ సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు.

# విద్యార్థులకు చదువుతో పాటు విజ్ఞానం అవసరం







**- ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**
**- విజయవంతంగా బాలోత్సవ వేడుకలు**
**- జిల్లా నలుమూలల నుండి పాల్గొన్న 5000 మంది విద్యార్థులు.**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 16**

విద్యార్థులకు చదువుతో పాటు విజ్ఞానం అవసరం అని; ఆ విజ్ఞానాన్ని వెలికితీసేందుకు కృషి చేస్తున్న బాలోత్సవ కమిటీ నిర్వాహకులను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు అభినందించారు. ఆదివారం పీవీఆర్ గ్రౌండ్స్ లో ప్రకాశం బాలోత్సవం ద్వితీయ పిల్లల పండుగ ఆనందోత్సాహాల నడుమ అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన విద్యనే అందించాలని, వారిపై తల్లిదండ్రులు ఒత్తిడి తేకూడదని సూచించారు. విద్యా - విజ్ఞానం సముపార్జించడం 1000 కోట్లతో సమానమన్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి వారిలో ప్రతిభా పాటవాలు వెలికి తీసేందుకు కృషి చేయాలన్నారు. బాలోత్సవాలు విద్యార్థులలో పోటీతత్వం అలవరచటంతో పాటుగా విజ్ఞానం పెంపొందించేందుకు దోహదపడుతున్నాయని కితాబిచ్చారు . ఇటువంటి వైజ్ఞానదాయకమైన కార్యక్రమాలు; నిరంతరం కొనసాగించాలని ఆయన సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అత్తోట కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రకాశం బాలోత్సవం ప్రకాశం జిల్లా ప్రగతికే కాదు, దేశ అభ్యున్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యాశాఖకు వన్నెతెచ్చే, విద్యాశాఖను ముందుకు తీసుకెళ్లేందుకు వైజ్ఞానిక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.'చంద్రునిఎకరం నేలపై వేయి చుక్కలు నాటినట్లుగా' వేలాదిమంది విద్యార్థినీ విద్యార్థులతో బాలోత్సవం నిర్వహించడం పండుగ వాతావరణ నింపిందని పేర్కొన్నారు. 'లక్ష పనులు ఉన్నా లక్ష్యాన్ని మరువకూడదన్న' లక్ష్యసాధనలో ఎన్ని అవాంతరాలు ఉన్నప్పటికీ, ప్రతికూల పరిస్థితుల్లోనూ నేడు బాలోత్సవం నిర్వహించడం పట్ల నిర్వాహకులను ఆయన అభినందించారు. ప్రభుత్వం నిర్వహించవలసిన బృహత్తర కార్యక్రమాలను బాలోత్సవం వేదిక నిర్వహించటం ప్రశంసనీయమన్నారు. వైజ్ఞానిక విద్యను అందించటం యజ్ఞం వంటిదని అటువంటి యజ్ఞంలో పాలు పంచుకోవటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో నిర్వహించనున్న బాలోత్సవాలకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ప్రజ్ఞా పాటవాలను వెలికి తీసేందుకు బాలోత్సవం కమిటీ చేస్తున్న కృషిని ఆమె కొనియాడారు. భ్రమరా టౌన్షిప్ అధినేత డాక్టర్ సతీష్ మాట్లాడుతూ బాలోత్సవం తలపెట్టిన యజ్ఞం దేశ ప్రగతికి, సమాజ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.వ్యాస రచన, వకృత్వం, పద్యం ,కథ చెప్పటం లతో పాటు 8వేదికలపై ప్రదర్శించిన లఘునాటికలు,జానపద నృత్యాలు, ఏకపాత్రలు, కోలాటం, సైన్స్ ఎగ్జిబిషన్, చిత్రాలేఖనం, మట్టితో బొమ్మలు,పలు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. బాలోత్సవ కమిటీ అధ్యక్షులు; బండారు లక్ష్మీనారాయణ ప్రారంభ సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాల నలుమూలల నుంచి వేలాదిగా( సుమారు 5000 మంది) విద్యార్థులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డి సి ఈ బి సెక్రటరీ ఎం. శ్రీనివాసరావు, బాలోత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు ఏ.వి. రమణారెడ్డి,అమరావతి; బాలోత్సవం కార్యదర్శి యు.వి.రామరాజు,యూ.టి.యఫ్. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, ఎంఈఓలు కిషోర్ బాబు, బాలాజీ, బాలోత్సవ కమిటీ నిర్వాహకులు కె. సుబ్రహ్మణ్యం, డి. వీరాంజనేయులు, ఎస్ రవి, జి.ఉమామహేశ్వరి,అబ్దుల్ హై, సిహెచ్.జయప్రకాశ్ రావు, దామా శ్రీనివాసరావు, సి. హెచ్. వినోద్,కె.యఫ్.బాబు,వి.బాలకోటయ్య,డి.యల్.ప్రసాద్,యస్.కె.ఖాజా హుస్సేన్, ఆర్. యన్. సురేష్,యు. భాస్కర్, బి.తిరుపతయ్య,మండ్ల శ్రీనివాసులు, యన్. చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.యుటిఎఫ్ సీనియర్ నాయకులు టి. నారాయణరావు,జనవిజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ బి.జవహర్,వి.మాలకొండారెడ్డి సహా వివిధ ప్రజాసంఘాల నాయకులు, తల్లిదండ్రులు ఈ ఉత్సవాలను సందర్శించారు. జిల్లా నలుమూలల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 5000 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి 300 మంది ఉపాధ్యాయులు, వందమంది ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు, వందమంది ఎన్సిసి కార్యకర్తలు పలువురు మహిళా కార్యకర్తలు అవసరమైన సహాయ సహకారాలు అందించారు. 13 కమిటీలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించాయి.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**- సి ఓ ఈ ఏ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు కే సుమన్, సహాధ్యక్షులు జి సంపత్ కుమార్**



**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి16**

రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కే. సుమన్, సహాధ్యక్షులు గంట సంపత్ కుమార్ కోరారు. ప్రకాశం జిల్లా ఒంగోలు లో ఆదివారం వారు పర్యటించి పలు శాఖలో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో మమేకమయ్యారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పాన్యం వేణు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమన్, సంపత్ కుమార్, రాష్ట్ర కోశాధికారి రమణ మూర్తి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీస్ అయినప్పటికీ రాష్ట్రంలో మెప్మా ,సెర్ఫ్ లలో పనిచేసే ఉద్యోగులకు అప్పటి ప్రభుత్వం హెచ్ ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించిందని ప్రస్తుతం అందరూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కీలక ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్నారని వీరికి భద్రత లేని కారణంగా అనేక ఇక్కట్లు పడుతున్నారని తెలుపుతూ అందరికీ హెచ్ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగ భద్రతతో పాటు, భరోసా కల్పించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల



మంత్రివర్గం సమావేశంలో ఆప్కాసు రద్దు పై వస్తున్న ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలుపుతూ ప్రభుత్వం మరల ప్రైవేటు ఏజెన్సీల దోపిడీకి గురి అయ్యేటట్లుగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులను బయటకు నెట్ట వద్దని తెలుపుతూ మెరుగైన విధానాన్ని తీసుకుని వచ్చి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని, అలాగే ఆప్కాస్ రద్దు పై ఏర్పడిన అణిచితిని ప్రభుత్వం తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా నాయకులు లాజర్, రాయుడు, వెంకటేశ్వర్లు, లక్ష్మి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సి-రాక్ ప్లే జోన్ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర






**పెన్ పవర్, పామూరు,ఫిబ్రవరి16.**

ప్లే స్కిల్స్ పెంచేలా జ్ఞానాన్ని పెంచే విధంగా మొదటిసారిగా పామూరులో సిరాక్ ప్లే జోన్ ని పెట్టారని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం సి-రాక్ ప్లే జోన్ ను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఉండే విధంగా ఇప్పుడు పిల్లలను మొబైల్స్ నుండి బయటికి తీసుకువచ్చి పిల్లలలో చురుకుతనం, ఆనందాన్ని రెట్టింపు చేసేలా, ప్లే స్కిల్స్ పెంచేలా జ్ఞానాన్ని పెంచే విధంగా మొదటిసారిగా పామూరులో సి రాక్ ప్లే జోన్ ని పెట్టారని, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ప్రకాశం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, పామూరు మాజీ సర్పంచులు డివి మనోహర్ ప్రసాద్, కావిటి వెంకటసుబ్బయ్య, ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, టిడిపి నాయకులు సింగనపల్లి హాజీ మస్తాన్, మొబీనా మౌలాలి,షేక్ షంషూర్, హాజీ గౌస్, ఆర్ఆర్ రఫీ, మస్తాన్ సిరాక్ ప్లే జోన్ నిర్వాహకులు ఎ వన్ రఫీ, షబ్బీర్, చాంద్ బాషా, మహబూబ్ బాషా లకు అభినందనలు తెలిపారు.


# అర్ధవీడు మండల ఆర్యవైశ్య సంఘం

# అధ్యక్షులుగా సుధాకర్ రావు ఎన్నిక




**అర్ధవీడు, పెన్ పవర్ , ఫిబ్రవరి 16**

అర్ధవీడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా మోదాల సుధాకర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . ఆదివారం మండల కేంద్రమైన అర్ధవీడు శ్రీ కోదండ రామస్వామి దేవాలయం నందు ప్రధాన కార్యదర్శి మోదాల శ్రీనివాసరావు నిర్వాహణలో అర్ధవీడు మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారిగా ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆర్గ నైజింగ్ కార్యదర్శి మరియు ప్రకాశం జిల్లా ఎన్నికల అధికారి మువ్వల శ్రీనివాసులు , ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు మరియు ఎన్నికల పర్యవేక్షణ బొంతల సుధీర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మోదాల సుధాకర్ రావు ను ఆర్యవైశ్యులు అర్ధవీడు మండల ఆర్యవైశ్య అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ సంధర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు సుధాకర్ కు అభినందనలు తెలిపారు. అనంతరం మువ్వల శ్రీనివాసులు, బొంతల సుధీర్ లను ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు. అర్ధవీడు మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరగడం పట్ల ఎన్నికల అధికారి మువ్వల శ్రీనివాసులు , ఎన్నికల పర్యవేక్షకులు బొంతల సుధీర్ లు ఆర్యవైశ్య లకు అభినందనలు తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి !!

**కోమరోలు మండలం అలసందల పల్లె లో**

**జి.బి. యెస్ వైరస్ కలకలం**

**జిల్లా లోనే మొదటి కేసుగా పరిగణన**

**గుంటూరు లోని జి.జి యెస్ హాస్పటల్ లో మహిళకు చికిత్స**

**లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి**

**బిజెపి నాయకులు అప్పిశెట్టి**



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి16**

జి.బి. యెస్ వైరస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బిజెపి నాయకులు అప్పిశెట్టి ఉదయ శంకర్ పేర్కొన్నారు కోమరోలు మండలం అలసందల పల్లె లో జిబిఎస్ వైరస్ నేపథ్యంలో అప్పిశెట్టి ఉదయశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి తగిన వైద్యం పొందాలని, తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని , సాధ్యమైనంత వరకు మాస్క్ ధరించాలని ఆయన కోరారు, శానిటైజర్ లను ప్రతి ఒక్కరు వినియోగించాలన్నారు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. అప్రమత్తంగా ఉంటే వ్యాధిని దూరం చేయవచ్చు అన్నారు. వైద్యాధి కారులు గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిచాలని కోరారు. పారిశుధ్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి గ్రామాలు శు భ్రంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. గుంటూరు లోని జి.జి ఎస్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న అలసందల పల్లె గ్రామానికి చెందిన కమలమ్మ అనే మహిళ ఆదివారం వైద్యశాలలో మృతి చెందడం పట్ల అప్పిశెట్టి ఉదయ శంకర్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు కుటుంభం సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియ చేశారు. ప్రజలు జ్వరం, కాళ్ళ నొప్పులు తదితరాలు ఉంటే వెంటనే వైద్యుల ను సంప్రదించి చికిత్స తీసుకోవాలని , కలుషిత నీరు త్రాగటం వలన ఈ వ్యాధి సంకమిస్తుందని, అంటు వ్యాధి కాక పోయినా అప్రమత్తంగా ఉండాల్సిందే నన్నారు.

## పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి




**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 16**

పారిశుద్ధపు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి హెచ్చరించారు ఆదివారం నాడు ఆయన పొదిలి పట్టణంలో విస్తృతంగా పర్యటించడంతోపాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన పంచాయితీ వార్డుల్లో చెత్త సేకరణ కోసం ఇటీవల మంజూరైన నూతన ట్రాక్టర్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధపు నిర్వహణ పట్ల రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధాసక్తులు చూపిస్తుందన్నారు అందువల్ల అధికారులు పారిశుద్ధపు నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించవద్దని నారాయణరెడ్డి సూచించారు అనంతరం ఆయన దర్శి రోడ్ లోని నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్ ను ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించి, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు తర్వాత పట్టణ శివారులోని కాటూరి వారి పాలెం గ్రామంలో నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు వల్ల వేసవికాలంలో పొదిలి పట్టణంలోని రైతులతో పాటు పరిసర గ్రామాలైన బుచ్చన్న పాలెం, కొత్తపాలెం, అన్నవరం, కాటూరి వారి పాలెం, పొదిలి లోని గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరా సమర్థవంతంగా జరిగేందుకు వీలు కలుగుతుందన్నారు అలాగే మండలంలోని ఏలూరు గ్రామంలో కూడా నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించడం జరుగుతుందని, ఇందువల్ల నిరాటంకంగా విద్యుత్ సరఫరా అందిస్తామని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కరాటే పోటీల్లో సత్తా చాటిన పొదిలి విద్యార్థులు





**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 16**

కరాటే పోటీల్లో పొదిలికి చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారు ఆదివారం నాడు అద్దంకి పట్టణంలో జరిగిన కరాటే పోటీల్లో పాల్గొన్న పొదిలి లోని రాజు కరాటే సెంటర్ కు చెందిన 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు ఆయా పోటీల్లో 20 మంది గోల్డ్ మెడల్స్ సాధించగా, ఐదు మంది సిల్వర్ మెడల్స్, మరో ఐదు మంది విద్యార్థులు బ్రాంచ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా సీనియర్ కరాటే గ్రాండ్ మాస్టర్ వి రవి తన శిష్యుడు అయిన రాజు మాస్టర్ తోపాటు అతని శిష్యరికంలో కరాటే నేర్చుకొని వివిధ స్థాయి మెడల్స్ ను సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా జిల్లా పి ఎం పి అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ ఇమాంస అభినందన సభలో పాల్గొని కరాటే మాస్టర్ రాజు, మెడల్స్ సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## అయినముక్కల గ్రామంలో దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్




**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఫిబ్రవరి 16**

మండలంలోని ఆయనముక్కల గ్రామంలో యక్కంటి రామిరెడ్డి తండ్రి ఇటీవల మరణించిన యక్కంటి బ్రహ్మారెడ్డి దశదినకర్మలలో ఆదివారం యర్రగొండపాలెం శాసనసభ్యులు రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ హాజరై ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో వైయస్సార్సీపి మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి మాజీ సర్పంచ్ యక్కంటి లింగారెడ్డి. యక్కంటి వీరనారాయణరెడ్డి. మండల పరిషత్తు మాజీ యక్కంటి ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి. మాజీ మండల పరిషత్ అధ్యక్షులు జోగి వెంకటనారాయణ.యక్కంటి సుబ్బారెడ్డి .సుబ్బారెడ్డి గురువారెడ్డి చిట్టి వెంకటేశ్వర రెడ్డి అల్లు వెంకట రమణారెడ్డి వెన్నా వెంకటేశ్వర్ రెడ్డి చిట్యాల శ్రీనివాసరెడ్డి కాశిరెడ్డి సాదం పిచ్చయ్య.దేవండ్ల సురేష్. వైఎస్ఆర్ సీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి 50,000 విరాళం అందించిన మల్లెబోయిన

### మల్లె బోయిన ను అభినందించిన డాక్టర్ ఉగ్ర



**పెన్ పవర్,పామూరు,ఫిబ్రవరి16.**

గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కనిగిరిలోని ప్రభుత్వ వైద్యశాలను వసతుల్లో కార్పొరేట్ వైద్యశాలకు దీటుగా సిద్ధం చేస్తున్న కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అభినందనీయుడని, ఆయన సేవలను మెచ్చి ప్రభుత్వ వైద్యశాలకు రాష్ట్ర టిడిపి కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, యారవ శ్రీనివాసులు వారి చేతుల మీదుగా ఉడుతాసాయంగా తన వంతు 50వేలు విరాళం అందించినట్లు తిరగలదిన్నె టిడిపి సీనియర్ నాయకులు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా మల్లెబోయిన మాట్లాడుతూ డాక్టర్ ఉగ్ర నేతృత్వంలో కనిగిరి నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి సాధించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెబోయిన గురు బ్రహ్మం, మహిళా నాయకురాలు ఆవుల రవణమ్మ పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

# జీబీఎస్ వ్యాధి పై ఆందోళన వద్దు

- రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 16**

జీబీఎస్ వ్యాధితో ప్రకాశం జిల్లా మహిళ మృతి చెందిన ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి స్పందించారు. జీబీఎస్ వ్యాధి పట్ల ప్రజలెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. జీబీఎస్ అంటు వ్యాధి కాదని,ఈ వ్యాధికి అన్ని ఆస్పత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎవరికైనా వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే డాక్టర్లు వెంటనే తగిన వైద్యం అందించాలని దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి సమీక్ష చేశారని తెలిపారు.ప్రజారోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని, ఈ వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని సూచించారు.

# నేడు పేర్నమిట్ట పరిసరాలలో విద్యుత్ అంతరాయం

**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి16**

విద్యుత్ మరమ్మత్తుల కారణంగా పేర్నమిట్ట, అంబేద్కర్ నగర్,ఈనాడు ఆఫీసు,ప్రతిభ కాలేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్,టొబాకో బోర్డు, ద్వారకా నగర్,సమతనగర్, పీర్లమాన్యం, మంగమూరు రోడ్డు ఆశ్రమం, కామేపల్లివారిపాలెం తదితర ప్రాంతాలలో సోమవారం ఉదయం 10 గం నుండి మధ్యాహ్నం 1 గం వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలదని ఒంగోలు టౌన్ డి.ఈ.ఈ. కె వి పాండురంగ రావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని వారు కోరారు.

# వైసీపీ కోటలో టిడిపి జెండా

## మోపాడులో వైసీపీని వీడి టిడిపిలో చేరిన 50 కుటుంబాలు





**పెన్ పవర్, పామూరు, ఫిబ్రవరి16**

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపై చంద్రబాబు నాయుడు పై, తనపై పూర్తి నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు పలువురు తెలిపారు. ఆదివారం మండలంలోని మోపాడు గ్రామంలో వైసీపీకి చెందిన 50 కుటుంబాలు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మోపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు మోరబోయిన గిడ్డయ్య యాదవ్, మాజీ జెడ్పిటిసి మోరబోయిన హుస్సేన్ రావు యాదవ్, రిజర్వాయర్ సూపర్ వైస్ చైర్మన్ మోరబోయిన నరసింహారావు, సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, యారవ సంజీవ ప్రసాద్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకుల సమక్షంలో టిడిపిలోకి చేరికలు జరిగినవి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపై చంద్రబాబు నాయుడు పై, తనపై పూర్తి నమ్మకంతో పార్టీలో చేరిన వారందరినీ అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# అలసందలపల్లిలో మెడికల్ క్యాంపు నిర్వహణ

**రాజుపాలెం పిహెచ్సి వైద్యాధికారిని రజాత్ భాను ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహణ.**

**జ్వరం ,ఒళ్ళు నొప్పులు ,తదితర వ్యాధులతో బాధపడే వారికి వైద్య పరీక్షలు, మందులు పంపిణీ.**

**జిబిఎస్ సోకిన కమలమ్మ మృతితో అలసందలపల్లి గ్రామంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్న వైద్య ఆరోగ్యశాఖ.**

**మరికొన్ని రోజులపాటు మెడికల్ క్యాంపు కొనసాగింపు.**

**జిబిఎస్ అంటువ్యాధి కాదని , ఆందోళన చెందవద్దని ప్రజలకు ధైర్యం చెబుతున్న వైద్యాధికారిని.**

**కమలమ్మ శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గడం వలననే మృతి చెంది ఉంటుంది.**







**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 16**

కొమరోలు మండలం దద్దవాడ పంచాయతీలోని అలసందలపల్లి గ్రామంలో జిబిఎస్ వైరస్ సోకి ఆ గ్రామానికి చెందిన బైళ్ళ కమలమ్మ(50) మృతి చెందింది. రాజుపాలెం వైద్యాధికారిణి రజాత్ భాను తెలిపిన వివరాల మేరకు బైళ్ళ కమలమ్మ ఈనెల 2వ తేదీన అస్వస్థకు గురైంది .ఆ మేరకు ఆమెను గిద్దలూరు లోని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స చేయించి గిద్దలూరు ప్రభుత్వ వైద్యాధికారుల సలహా మేరకు ఆమెను ఈ నెల మూడో తేదీన గుంటూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి ఆమె రక్త నమూనాలను పరీక్షల నిమిత్తం హైదరాబాద్ ల్యాబ్ కు పంపించారు. అక్కడి నుంచి శనివారం ఫలితాలు రావడంతో కమలమ్మకు జిపిఎస్ వ్యాధి సోకినట్లుగా శనివారం గుంటూరు ప్రభుత్వ వైద్యశాల అధికారులు నిర్ధారించారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నుంచి సమాచారం అందడంతో గత రెండు రోజులుగా అలసందలపల్లి గ్రామంలో రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని షేక్ రజాత్ భాను ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నారు. మేరకు గ్రామంలో గత రెండు రోజులుగా ఇంటింటి సర్వే నిర్వహించి సాధారణ జ్వరం ,ఒళ్ళు నొప్పులు తదితర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 73 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామని ఆమె తెలిపారు .ఆ గ్రామంలో 165 గృహాలు ఉన్నాయని, 493 మంది జనాభా ఉన్నట్లుగా ఆమె తెలిపారు, మెడికల్ క్యాంపును సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకట నాయుడు ,మార్కాపురం డిఎల్పిఓ భాగ్య జ్యోతి, ఒంగోలు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ డి బాల శంకర్రావు, కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి ,ఈ ఓ ఆర్ డి బ్రహ్మయ్య తదితర అధికారులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కాగా గుంటూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కమలమ్మ ఆరోగ్య పరిస్థితి క్షీణించటంతో ఆదివారం సాయంత్రం ఆమె మృతి చెందినట్లుగా తమకు సమాచారం అందిందని వైద్యాధికారిని రజాత్ భాను తెలిపారు . అయితే జిబిఎస్ వ్యాధి అంటువ్యాధి కాదని ప్రాణాంతకమైన వ్యాధి కూడా కాదని , ఆమె తెలిపారు. గత ఏడాది అక్కపల్లె గ్రామానికి చెందిన ఒక యువకునికి జిపిఎస్ లక్షణాలతో వ్యాధి సోకిందని అయితే అతనికి సకాలంలో వైద్య సేవలు అందడంతో ఆ వ్యక్తి కోలుకొని ఆరోగ్యంగా ఉన్నాడని అని చెప్పారు .కాగా కమలమ్మ శరీరంలో వ్యాధినిరోధక శక్తి తగ్గిపోవడంతో ఆమె జిపిఎస్ వ్యాధి నుంచి కోలుకోలేకపోయిందని అందువలన ఆమె మృతి చెంది ఉంటుందని వైద్యాధికారిని తెలిపారు కావున ప్రజలు జిబిఎస్ వ్యాధి పట్ల భయాందోళన చెందవద్దని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సూచనలు సలహా మేరకు మరికొన్ని రోజులు అలసందలపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పీహెచ్ఎన్ రజిని ,సిహెచ్ఓ రవికిరణ్ ,ఏఎన్ఎం లక్ష్మి ,ఆశా కార్యకర్తలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# కోటపాటి వారి వివాహ వేడుకలో పాల్గొన్న ప్రముఖ నాయకులు


## ఎమ్మెల్యే.డాక్టర్ ఉగ్ర, దామచర్ల, ఇంటూరి రాజేష్.





**పెన్ పవర్, పామూరు, ఫిబ్రవరి16.**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్దన్ రావు సోదరుడు కోటపాటి చంద్రశేఖర్ సుధారాణి ల కుమార్తె వివాహం పామూరు పట్టణంలోని పువ్వాడి కన్వెన్షన్ హాల్ నందు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ , కందుకూరు తెదేపా నాయకులు ఇంటూరి రాజేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు యారవ శ్రీనివాసులు, ఎన్ నరసింహారావు, ప్రముఖ పారిశ్రామికవేత్త తిరువీది జనార్దన్ రావు, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, సిఎస్ పు రం మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయళ్ళ నారాయణరెడ్డి, పువ్వాడి రామారావు, టిడిపి సీనియర్ నాయకులు ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు. పలువురు ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.



# మొక్కజొన్న కంపెనీ ప్రతినిధులను పిలిపించండి

## ఆర్గనైజర్లకు ఏ డి ఏ ఆదేశం





**అర్ధవీడు, పెన్ పవర్, ఫిబ్రవరి 16**

అర్ధవీడు మండలంలో మొక్కజొన్న ను రైతులు సాగు చేశారని ఆశించిన మేరకు దిగుబడు రానందున మొక్కజొన్న ప్రతినిధులను పిలిపించి రైతులతో మాట్లాడాలని మార్కాపురం ఏడిఏ బాలాజీ నాయక్ మొక్కజొన్న ఆర్గనైజర్లకు ఆదేశించారు . మండలంలోని ఆర్గనైజర్లతో అర్ధవీడు రైతు బరోస కేంద్రం నందు ఆదివారం సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావేరి కొన్ని కంపెనీలు ఆశించిన మేరకు దిగుబడి తగ్గాయని కాబట్టి ఇప్పటికే తమకు రైతులు తెలియజేశారన్నారు. మొక్కజొన్న కంపెనీ ప్రతినిధులను పిలిపించి రైతులకు న్యాయం చేయాలని ఆదేశించారు . ఈ నెల 18 , 19 తేదీలలో రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ మొహమ్మద్ ,మొక్కజొన్న ఆర్గనైజర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## రాష్ట్ర మహిళ విభాగం అధ్యక్షురాలిగా బండ్ల తిరుమల దేవి




**వేటపాలెం , పెన్ పవర్ , ఫిబ్రవరి 16**

వేటపాలెం మండలం జెడ్పిటిసి అయినా బండ్ల తిరుమల దేవి ఆదివారం విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధుల సమావేశంలో, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా వేటపాలెం మండలం జడ్పిటిసి బండ్ల తిరుమల దేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశం విజయవాడ గుణదలలోని దేవాంగ హాస్టల్ భవనంలో జరిగింది. ఈ సందర్భంగా, తిరుమల దేవి మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం తమ కృషిని కొనసాగించేందుకు సన్నద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిన కావూరివారిపాలెం గ్రామస్తులు










**చీరాల, పెన్ పవర్, ఫిబ్రవరి16**

చీరాల మండలం కావూరివారిపాలెం పంచాయతీకి చెందిన 150 కుటుంబాలు ఆదివారం చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యని కలుసుకుని అధికారికంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రముఖ గ్రామ పెద్దలు పాలిపోయిన పెద్ద అంకిరెడ్డి, కావూరి యద్దలరెడ్డి, వెంకట్ రెడ్డి మరియు ఇతర నాయకుల ఆధ్వర్యంలో గ్రామస్థులు ఒక మనోగతంతో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తెలుగుదేశం పార్టీ అభివృద్ధి, ప్రజాసేవకు కట్టుబడి ఉంది. గ్రామస్తుల ఈ మద్దతు మరింత ఉత్సాహాన్ని అందిస్తుంది. అందరూ సమిష్టిగా కలిసి పని చేస్తే గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కరాటేలో శ్రీ వివేక విద్యార్థుల విజయకేతనం





**వేటపాలెం, పెన్ పవర్, ఫిబ్రవరి 16**

అద్దంకి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన కరాటి పోటీలలో శ్రీ వివేక స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఆర్ బి డ్రాగన్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే కుంగ్ ఫ్యూ, తెక్వాండో ఛాంపియన్షిప్- 2025 పోటీలలో శ్రీ వివేక హై స్కూల్ విద్యార్థులు పాల్గొని తన ప్రతిభను చాటారు. ఆరవ తరగతికి చెందిన షేక్ ఫరీదా ఎల్లో బెల్ట్ విభాగంలో సెకండ్ ప్లేస్, నాలుగో తరగతికి చెందిన ఎస్కే హుస్సేన్ వైట్ బెల్ట్ విభాగంలో థర్డ్ ప్లేస్, పి జస్వంత్ వైట్ బెల్ట్ విభాగంలో సెకండ్ ప్లేస్, కే మనోజ్ వైట్ బెల్ట్ విభాగంలో ఫస్ట్ ప్లేస్, సిహెచ్ హేమ వర్షా వైట్ బెల్ట్ విభాగంలో ఫస్ట్ ప్లేస్, బి యశ్వంత్ వైట్ బెల్ట్ కటావే భాగంలో ఫస్ట్ ప్లేస్ సాధించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ కావూరు నరేందర్ రెడ్డి గెలుపొందిన విద్యార్థులకు సాల్ వాళ్ళు కప్పి అభినందించారు.

## చాళుక్య శైలి శ్రీ త్రివిక్రమ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే







**చీరాల,పెన్ పవర్,ఫిబ్రవరి 16**

పర్చూరు మండలం చెరుకూరు గ్రామంలోని చాళుక్య శైలి శ్రీ త్రివిక్రమ స్వామి వారి దేవస్థానంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, ఎమ్మెల్యే కి ఆశీర్వచనాలు అందజేశారు. దేవాలయ అభివృద్ధికి కృషి పూజా కార్యక్రమాల అనంతరం, మద్దులూరి మాలకొండయ్య ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ పరిసరాల అభివృద్ధి, యాత్రికుల సౌకర్యాల విస్తరణ, మూల ప్రాంగణ శుద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రముఖులు, తదితరులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.



# ఆక్రమణలపై విచారణ వేగవంతం

**– కమిషన్ ఎదుట హాజరైన ఆక్రమణదారులు**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 16**

పట్టా భూముల ఆక్రమణ కేసులో పోలీస్ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిషన్ ఆక్రమణదారులను 16వ తేదీ హాజరు కావలసిందిగా నోటీసులు జారీ చేయడం జరిగింది. దీనిపై కొందరు ఆక్రమణదారులు మాత్రమే హాజరైనట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే నాలుగో తరగతి ఉద్యోగుల సంఘానికి 1972వ సంవత్సరంలో ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ప్రభుత్వ రేటు చెల్లించి తొమ్మిది ఎకరాల 70 సెంట్లు ఇవ్వడం జరిగింది. అందులో 144 మంది సభ్యులకు ప్లాట్లు ఏర్పాటు చేసి ఇవ్వడం జరిగింది. కమ్యూనిటీ పర్పస్ కు గాను ఎకరా 10 సెంట్లు కేటాయించారు. అయితే ఆ స్థలం నందు 22 మంది ఆక్రమణదారులు ఆక్రమించి ఇంటి నిర్మాణం చేసినట్లు కేసు నమోదు చేయడం జరిగింది. దీనిపై జిల్లా ఎస్పీ కమిషన్ ఏర్పాటుచేశారు.కమిషన్ కు ఇన్స్పెక్టర్ సమీముల్లా ను నియమించారు. ఈ విషయంపై ఫిర్యాదుదారులను పిలిచి విచారించిన పిదప ఆక్రమణదారులకు నోటీసులు అందజేయడం జరిగింది. వారిని వారి దగ్గర ఉన్న హక్కు పత్రాలు తీసుకొని రావాల్సిందిగా కమిషన్ ఆదేశించింది. దీంతో కొందరు మాత్రమే హాజరైనట్లు తెలిపారు. త్వరలో ఈ విచారణ పూర్తి చేసి అధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు ఇన్స్పెక్టర్ సమీయుల్లా తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇంటూరి రాజేష్





**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 16**

కనిగిరి నియోజకవర్గం పామూరు లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ సోదరుడు కుమార్తె భావన – అభిలాష్ ల వివాహ వేడుకకు నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులివర్తి బసవయ్య నాయుడు, కంచర్ల విజయ శ్రీనివాస్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఎమ్మెల్యే ఇంటూరిని కలిసిన తలతోటి మస్తాన్





**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 16**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరు పర్యటన విజయవంతంలో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృషి ఎనలేనిదని టిడిపి నాయకులు తలతోటి మస్తాన్ అన్నారు. ఆదివారం ఆయన ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తలతోటి మస్తాన్ మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేయడంలో ఇంటూరి నాగేశ్వరరావు పాత్ర కీలకంగా ఉందని ఆ పాత్రను సక్రమంగా నిర్వర్తించాడని చెప్పడంలో శనివారం జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనే ఉదాహరణగా చెప్పవచ్చని ఆయన అన్నారు. కందుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కందుకూరులో 50 కోట్ల రూపాయలను ప్రకటించటం పట్ల ఇంటూరి నాగేశ్వరరావు చూపిన ప్రత్యేక చొరవే అందుకు కారణమని ఆయన అన్నారు. కందుకూరు మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని అనడంలో ప్రజలకు ఉన్న సందేహం చంద్రబాబు నాయుడు పర్యటనతో తొలగిపోయిందని అందుకు ఎమ్మెల్యే కు మస్తాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నగరంలోని అన్ని పార్కులను అభివృద్ధి చేస్తాం

**:ప్రతి పార్కులో జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేస్తున్నాం**

**:స్థానిక ప్రజలు, చిన్నారులు ఉల్లాసంగా గడిపేందుకు పార్కులు అవసరం**

**:ప్రజల ఆరోగ్యంగా ఉంటే ఆర్థికంగా అభివృద్ధి సాధ్యం**

**:రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**:నగరంలోని మూడు పార్కుల్లో జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన మంత్రి**







**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు, ఫిబ్రవరి 16**

నెల్లూరు నగరంలోని 54 డివిజన్లలోని అన్ని పార్కులను పూర్తి మౌలిక వసతులు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. నగరంలోని 5డివిజన్ పరిధిలో ఎస్వీఆర్ పార్కు తోపాటు, 14వ డివిజన్లలో మాగుంట సుబ్బరామిరెడ్డి ఉద్యానవనంలో, 16వ డివిజన్ జగదీష్ నగర్ మొదటి వీధి పార్క్ లో జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటును ఆదివారం మంత్రి డాక్టర్ పొంగురు నారాయణ, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ స్థానిక టిడిపి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు..

ఈ సందర్భంగా మంత్రి నారాయణ కు స్థానిక కార్పొరేటర్లు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఘన స్వాగతం పలికారు

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014లో తాను మంత్రిగా ఉన్న సమయంలో 100 పార్కుల పునరుద్ధరణకు సంకల్పించినట్లు చెప్పారు. గత ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసిందన్నారు. గత ఐదేళ్లలో పార్కులో ఆట వస్తువులు మూలాన పడ్డాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తిరిగి వాటిని పునరుద్ధరిస్తున్నామన్నారు. 30 రోజుల్లోగా జిమ్ ఎక్విప్మెంట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. మున్సిపల్ పాఠశాలల్లో క్రీడ మైదానాల ఆధునీకరణకు చర్యలు చేపట్టామన్నారు. గుంట బడిలో ఉన్న అతిపెద్ద మైదానాన్ని కోటి రూపాయలు నిధులు వెచ్చించి ఆధునికరిస్తున్నామన్నారు. కొన్ని ఆట స్థలాలలో బాస్కెట్బాల్, ఫుట్బాల్ కోర్టులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించామన్నారు. స్థానిక డివిజన్ ప్రజలు, చిన్నారులు ఆనందంగా గడిపేందుకు పార్కులు అవసరం అన్నారు. ఆ దిశగా పార్కులను పూర్తి మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపల్ పాఠశాలలో స్వచ్ఛభారత్ నిధులు, సి ఎస్ ఆర్ ఫండ్స్ లేదా కార్పొరేషన్ నిధులతో మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం కేంద్రం అందించిన నిధులను వెనక్కి పంపిందన్నారు. 165 కోట్ల హడ్కో నిధులతో సంఘం బ్యారేజీ వద్ద శుద్ధ త్రాగునీరు, నెల్లూరు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని తిరిగి పునరుద్ధరిస్తామన్నారు. నెల్లూరు నగరంలో మూడువేల వీధిలైట్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ తప్పిదాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అపార అనుభవంతో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తామన్నారు. రాష్ట్ర ఆర్థికంగా బలపడాలంటే ప్రజల ఆరోగ్యంగా ఉండాలి అని అన్నారు. వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు దేశ విదేశాల్లో అధ్యయనం చేశామన్నారు. ఈనెల 25న నెల్లూరు లో ప్లాంట్ ఏర్పాటుకు టెండర్లు పిలవనున్నట్లు చెప్పారు. మొదటి విడతగా విశాఖ పట్నం గుంటూరులో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నెల్లూరు నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు ఈ సందర్భంగా మంత్రి చెప్పారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ వైఓ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, స్థానిక కార్పొరేటర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య విషయంలో రాజీ పడని కూటమి ప్రభుత్వం

***20 మంది లబ్ధిదారులకు 19,01,127రూపాయలు సీఎంఆర్ సహాయ నిధి చెక్కుల పంపిణీ***

**:ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 16:**

రాష్ట్రంలో పేదల ఆరోగ్య విషయంలో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంత మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టడానికైనా సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 20 మందికి ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు సరైన వసతులు కల్పిస్తుందని తెలిపారు.. ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా రాష్ట్రంలో ఎంతో మంది పేదల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా అందిస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. మొత్తం 20 మందికి 1901127 రూపాయలను చెక్కుల రూపంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నాయకులు చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీను, షేక్ సలాం, చెరుకూరి సూర్యనారాయణ, గుమ్మడి బ్రహ్మయ్య, అమరనేని రాములు, కొల్లి అవినాష్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# తెలుగు జాతి కీర్తి పతాక శ్రీకృష్ణదేవరాయలు



**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి16**

దేశభాషలందు తెలుగు లెస్స అని ఎలుగెత్తి చాటిన మహా తేజో విరాజం శ్రీకృష్ణదేవరాయల స్ఫూర్తితో మనమందరం తెలుగు భాషాభివృద్ధికి పునరంకితం కావాలని సాహితీ లోకం పిలుపునిచ్చింది. శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం తెలుగు వల్లభుని 554వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ 500 ఏళ్ల నాడే తెలుగు భాషకు, తెలుగు జాతికి, తెలుగు నేలకు విశిష్టత ఖ్యాతిని కల్పించిన తెలుగు జాతి కీర్తి పతాక రాయలవారిని స్మరించుకోవలసిన బాధ్యత యావత్ తెలుగు జాతిపై ఉందన్నారు. సంగీతం, సాహిత్యం చిత్ర లేఖనం, నాట్యం, శిల్పం వంటి లలిత కళలకు కృష్ణ రాయల పరిపాలనాయుగం స్వర్ణ యుగం లాంటిది అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ వైద్యులు డా. నారపుశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు భాషకు పూర్వ వైభవాన్ని చేకూర్చడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళిగా పేర్కొన్నారు. నాగభైరవ కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ తాను చేసిన యుద్ధంలోనూ ఓటమి ఎరుగని చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలని యుద్ధ విరామ సమయాల్లో కవి సమ్మేళనాలు సాహితీ గోష్ఠులు సాహితీ సమరాంగణ సార్వభౌముడు కృష్ణ రాయల వైభవాన్ని ప్రస్తుత తరానికి చాటి చెప్పాల్సిన ఆవశ్యకత మనపై ఉందన్నారు.. లలిత కళా అకాడమీ అధ్యక్షులు డా.సంతవేలూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ సంస్కృతాంధ్ర కన్నడ భాషలలో తిరుగు లేని భాషా పటిమ ఉన్న కవి చక్రవర్తి కృష్ణదేవరాయలని ప్రకృతి వర్ణనలకు, గ్రామీణ వాతావరణానికి ఆయన రచించిన ఆముక్తమాల్యద అద్దం పడుతుందన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com